నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నిర్మల్

సోమవారం 6 నవంబర్ 2023 | MONDAY, NOVEMBER 6, 2023 | NIRMAL | పేజీలు PAGES : 12



నిర్మల్ చైన్‌గేట్ : యువకులకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలుకుతున్న మంత్రి అల్లోల



ఎదులాపురం : బీఆర్ఎస్‌లో చేరిన వారితో కలిసి నినాదాలు చేస్తున్న ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న

అవ్వా నీ ఓటు నాకే: తలమడుగు మండలం రుయ్యాడిలో బోథ్ అభ్యర్థి అనిల్ జాదవ్ ప్రచారం





కారు గుర్తు కండువా.. : కడెం: కన్నాపూర్ నాయకులకు కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఖానాపూర్ అభ్యర్థి జాన్సన్‌నాయక్



తానూర్ : బెల్‌తరోడలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

# బ్రహ్మారథం

.. మధ్యపేజీలో

## బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులకు నీరాజనం

**పది నియోజకవర్గాల్లో దూసుకుపోతున్న గులాబీ సైన్యం**

**మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ.. ఇంటింటికీ తిరుగుతూ..**

**ఇంకా బయటికి రాలేకపోతున్న ప్రతిపక్ష పార్టీల నాయకులు**

**భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్)** అభ్యర్థులు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. గులాబీ బాస్, సీఎం కేసీఆర్ అభ్యర్థులను ప్రకటించి దాదాపు 74 రోజులు అవుతున్నది. అప్పటి నుంచి ప్రజాక్షేత్రంలోనే ఉంటూ అభివృద్ధి, సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోలోని అంశాలను గడపగడపకూ వెళ్లి వివరిస్తున్నారు. ప్రజా సంక్షేమానికి వందలాది పథకాలు తీసుకొచ్చిన బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. పది నియోజకవర్గాల్లో అభ్యర్థులు లేచింది మొదలు.. పడుకునే వరకు క్యాంపేయిన్‌లను జోరుగా సాగిస్తున్నారు.తాజాగా ఆదివారం అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, బాల్క సుమన్, విఠల్‌రెడ్డి, జాన్సన్ నాయక్, జోగు రామన్న, అనిల్ జాదవ్, దివాకర్‌రావు, దుర్గం చిన్నయ్య, కోనేరు కోనప్ప, కోవ లక్ష్మి ప్రచారం నిర్వహించారు. కాగా.. ప్రతిపక్ష పార్టీలు మాత్రం ప్రచారంలో వెనుకబడి ఉన్నాయి.

*- మంచిర్యాల, నవంబర్ 5(నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

# కాంగ్రెస్‌లో ముసలం

**పార్టీకి రాజీనామా చేయనున్న సీనియర్లు**

- రెబల్‌గా సంజీవ్‌రెడ్డి పోటీ
- అధిష్టానం తీరుపై ఆగ్రహం

..2లో



**ఆదిలాబాద్ జిల్లాలో** కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ అంధకారంలో పడింది. ఆదిలాబాద్ నియోజకవర్గ టికెట్ కేటాయింపు విషయంలో అధిష్టానం నిర్ణయంపై సీనియర్ నాయకులు భగ్గుమంటున్నారు. ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షుడు సాజిద్‌ఖాన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సుజాత, సీనియర్ నాయకుడు సంజీవ్‌రెడ్డి, ఇతర నాయకులు హస్తం పార్టీకి గుడ్‌బై చెప్పనున్నారు. ఆదిలాబాద్ టికెట్ విషయంలో అధిష్టానం పునరాలోచించాలని వారు కోరుతున్నా స్పందన లేకపోవడంతో ఈ నిర్ణయానికి వచ్చారు. కాంగ్రెస్ రెబల్‌గా పార్టీ సీనియర్ నాయకుడు సంజీవ్‌రెడ్డి పోటీ చేయనున్నారు.

*- ఆదిలాబాద్, నవంబర్ 5 (నమస్తే తెలంగాణ)*



పద్మల్‌పురి కాకో ఆలయం వద్ద నృత్యం చేస్తున్న గుస్సాడీలు

# దండారి సంబురం

- పద్మల్‌పురి కాకో ఆలయంలో అట్టహాసంగా వేడుకలు
- పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ఆడబిడ్డలు
- సంస్కృతీ సంప్రదాయాల నడుమ పూజలు
- ఆటాపాటలతో మార్మోగిన గుడిరేవు తీరం
- ఆకట్టుకున్న గుస్సాడీ నృత్యాలు
- ఈ నెల 8న దర్బార్

..2లో